లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

కొణిజర్ల : సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

బోనకల్లు : మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపీడీవో

కారేపల్లి, జనవరి 19: పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ఆఫీసర్, జిల్లా సహాయక అధికారి జీ.గంగాధర్ తెలిపారు. ఆదివారం గ్రామసభల నిర్వహణపై ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో సురేందర్, తహసీల్దార్ సంపత్కుమార్, ఎస్సై ఎన్.రాజారాం, ఏవో అశోక్కుమార్ పాల్గొన్నారు.

కారేపల్లి, జనవరి 19: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల్లోనే నిర్వహించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఎర్రబోడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరపటి సీతారాములు, కల్లి రామచంద్రు, కుర్సం శ్రీను, పూనెం బాబు, చరప వీరస్వామి, కరపాటి లక్ష్మయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్

పెనుబల్లి, జనవరి19: ప్రభుత్వ పథకాలు పొందేందుకు పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని తహసీల్దార్ గంటా ప్రతాప్ తెలిపారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పత్యేక సెల్ ఏర్పాటు చేయడంతో ఆ సెల్ను ఆయన పరిశీలించారు. ఒక్కొక్క పథకానికి ఒక్కొక్క రికార్డు తయారు చేశామని, తప్పనిసరిగా దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసుకున్న దానిని రికార్డులో నమోదు చేసి ఆన్లైన్లో పొందుపర్చడం జరుగుతుందని తెలిపారు.

గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

మధిర రూరల్, జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తహసీల్దార్ రాళ్ళబండి రాంబాబు తెలిపారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కమిషనర్ సంపత్కుమార్తో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త రేషన్కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మున్సిపాల్టీలో వార్డుల వారీగా, మండలంలో గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేస్తామని తెలిపారు.

బోనకల్లు, జనవరి 19: గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఏవో పసులూరి విజయ్కుమార్, ఎంపీవో శాస్త్రీ, ఆర్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం

కొణిజర్ల, జనవరి 19: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 26 నుంచి అమలు కానున్న రేషన్కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పథకాలపై ఆదివారం అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈవోలు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎల్పీవో రాంబాబు, ఎంపీడీవో రోజారాణి, తహసీల్దార్ రాము, ఎంపీవో రాజేశ్వరి, ఎంఏఓ బాలాజీ పాల్గొని గ్రామ సభల ఏర్పాటు, లబ్ధిదారుల ఎంపికపై వివరించారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

పెనుబల్లి, జనవరి 19: ప్రభుత్వం జనవరి 26 నుంచి అందజేయనున్న రేషన్కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని తహసీల్దార్ గంటా ప్రతాప్ తెలిపారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ.. అర్హులైన పేద ప్రజలకు అందించనున్న రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు కొనసాగుతుంటాయని, గ్రామాల్లో ప్రజలు ఈ పథకాలను అందుకునేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. దళారులను ఆశ్రయించవద్దు, నేరుగా అధికారులను కలవాలని సూచించారు. మండలంలో 21వ తేదీ నుంచి 23 వరకు గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

లబ్ధిదారుల ఎంపికపై ప్రజలు ఆందోళన చెందవద్దు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

ఎర్రుపాలెం, జనవరి 19: ప్రభుత్వ పథకాల అమలుకు జరుగుతున్న లబ్ధిదారుల ఎంపికపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం బనిగండ్లపాడులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 26 నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్కార్డుల జారీ మొదలవుతుందన్నారు. లబ్ధిదారులను గ్రామసభలో పారదర్శకంగా ఎంపిక చేస్తారన్నారు. ప్రజాపాలనలో ప్రజలందరి సమక్షంలో నిర్ణయాలు తీసుకుంటామని, గ్రామసభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. బనిగండ్లపాడు గ్రామాన్ని సెంటర్ పాయింట్గా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రామదాసునాయక్, రాయల నాగేశ్వరరావు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, యరమల రామచంద్రారెడ్డి, సౌజన్య, వేమిరెడ్డి సుధాకర్రెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్రెడ్డి, వెంకటకృష్ణారావు, పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముదిగొండ, జనవరి 19: మండల పరిధిలోని మల్లన్నపాలెం మాజీ సర్పంచ్ కోలేటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు ఆదివారం పరామర్శించారు. శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా ఆదివారం ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శ్రీనివాస్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామసభలను అడ్డుకుంటాం : సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

బోనకల్లు, జనవరి 19: మండలంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించే గ్రామసభల్లో నిజమైన అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామసభలను అడ్డుకుంటామని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో సీపీఐ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో పంచాయతీ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో గ్రామసభల ద్వారా అర్హుల జాబితా ఎంపిక చేయనున్నట్లు, ఇప్పటికే అధికారులు తెలిపాలన్నారు. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని, అటుగా ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యంగల ఏలేష్, మాతంగి శ్రీనివాసరావు, బలుగూరి అచ్చయ్య, వెంకటమ్మ, చావా రామకృష్ణ, వసంత, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

మాట్లాడుతున్న నాయకులు

సత్తుపల్లిటౌన్, జనవరి 19: భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలని, సత్తుపల్లి మున్సిపాలిటీలో ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గంగారం ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు పథకం అమలు చేయాలన్నారు. బలబుచ్చయ్య, కువ్వారపు లక్ష్మణరావు, ఎలగం రాములు, ముత్తిని శ్రీను, దేవళ్ల రామారావు, బండి వేలాద్రి, హసావత్ కృష్ణ, సునందన్రావు, సత్యం పాల్గొన్నారు.

మానవ సేవే.. మాధవ సేవ

రగ్గులు అందజేస్తున్న సంస్థ సభ్యులు

సత్తుపల్లిటౌన్, జనవరి 19: సత్తుపల్లికి చెందిన నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం రంగారావుబంజర గ్రామంలోని పేద హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలకు ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నరసింహారెడ్డి, తోట కిరణ్ మాట్లాడుతూ.. సమాజంలోని పేద, బడుగు వర్గాలకు చేసే సేవ మాధవ సేవతో సమానన్నారు. 2018 నుంచి సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నవభారత్ డిగ్రీ కళాశాల పూర్వవిద్యార్థి దుద్దెపూడి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ డాక్టర్ మిరియాల నాగరాజు ఆర్థిక సహాయాన్ని సంస్థకు అందించారు. టీ.వీ.రామారావు, బొల్లిపోగు సురేష్, మాదిరాజు పుల్లావు, సురేందర్సింగ్, బోలెపాషా పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ విజయశాంతి

పెనుబల్లి, జనవరి 19: జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కల్లూరు చెక్పోస్టు ముత్తగూడెంలో ఆదివారం డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ రూల్స్పై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బీ.విజయశాంతి అవగాహన కల్పించారు. వాహనాలు రోడ్డుపై నడిపేటప్పుడు సరైన డ్రైవింగ్ లెసెన్స్తో పాటు, వాహనం యొక్క వాలిడ్ ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తదితర డాక్యుమెంట్లు అన్ని ఉండాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వీ.నిశ్చల, సీతారాములు, సాహిల్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

మధిర, జనవరి 19: మధిర రైల్వేగేట్ సమీపంలో రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. మధిర రైల్వేగేట్ సమీపంలో కి.మీ.నెంబర్ 528/30-32 దిగువ మెయిన్లైన్ రైలు పట్టాలపై వెళ్తున్న గుర్తు తెలియని రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు కలిగి ఉంటాడని, మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు, ఆధారాలు లభించని కారణంగా మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఖమ్మం జీఆర్పీ ఎస్సై పీ.భాస్కర్రావు కేసు నమోదు చేయగా, మధిర జీఆర్పీ అవుట్పోస్టు ఇన్చార్జి ఎస్.వేణుగోపాల్రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712658607, 8712568500 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఏకలవ్య మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కారేపల్లి, జనవరి 19: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఫిబ్రవరి 16 నుంచి ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలో 1380 ఖాళీలకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించి ప్రవేశ పరీక్ష నిర్వహించి వచ్చిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ పాటిస్తూ విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నాగవర్షిత్కు సన్మానం


శ్రీనాగవర్షిత్ వీరదాసును సన్మానిస్తున్న గామపెద్దలు

తిరుమలాయపాలెం, జనవరి 19: జాతీయ స్థాయి యువజనోత్సవాల యూత్ ఫెస్టివల్ సందర్భంగా జాతీయ స్థాయి డ్రాయింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన మండలంలోని దమ్మాయిగూడేనికి చెందిన శ్రీనాగ వర్షిత్ వీరదాసును ఆదివారం మాజీ సర్పంచ్ ఆలిస్యం నాగేశ్వరావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు సన్మానించారు. జాతీయ స్థాయి విజేతగా నిలిచి గ్రామానికి మంచి పేరు తెచ్చిన నాగవర్షిత్ను అభినందించారు. గ్రామ పెద్దలు దొండేటి చలమయ్య, నెల్లూరి ప్రసాద్రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి పరామర్శ

కారేపల్లి, జనవరి 19: మండలంలోని మాజీ ఎంపీటీసీ బాణోతు లాల్ నాయక్ తండ్రి దేవ్లానాయక్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ లాలునాయక్ను ఫోన్లో ఆదివారం పరామర్శించారు. దేవ్లానాయక్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దేవ్లానాయక్ కుటుంబాన్ని జీవన్లాల్ యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీరా వీరన్న పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొణిజర్ల, జనవరి 19: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని పల్లిపాడు సమీపంలోని వైష్ణవి ఫ్యాక్టరీ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచి మండలం నాయకన్గూడెం గ్రామానికి చెందిన వికలాంగుడు మేతకాని గోపి(36), గట్టుసింగారం గ్రామానికి చెందిన ఓర్సు రామారావు వైరాలోని ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యలో వైష్ణవి ఫ్యాక్టరీ వద్ద అతివేగంగా వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోపి అక్కడికక్కడే మృతిచెందగా రామారావుకు తీవ్ర గాయాలయ్యాయి. అతనిని ప్రమాదం జరిగిన కారులోనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి మంగమ్మ ఫిర్యాదు మేరకు కొణిజర్ల ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి నగదు స్వాహా

వేంసూరు, జనవరి 19: సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి నగదు పోగొట్టుకున్న ఘటన మండలంలోని చోటు చేసుకుంది. వేంసూరు ఎస్సై వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చౌడవరం తండాకు చెందిన భూక్యా తిరుపతిరావు ఫోన్లో తెలియని యాప్ ఇన్స్టాల్ అయిందని, అతనికి తెలియకుండానే నగదు రూ.43,760 నాలుగు విడతలుగా పోయాయని, వెంటనే సైబర్క్రైం నెంబర్ 1930 కాల్ చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ఖమ్మం రూరల్, జనవరి 19: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం పెద్దతండా పంచాయతీలోని నాయుడుపేటకు చెందిన బొల్లెపల్లి హరినాథ్(20) కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో చర్చి పాస్టర్గా సేవలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం నాయుడుపేటలోని తన ఇంటినుంచి ఖమ్మం బయలుదేరాడు. నాయుడుపేటలోని ప్రధాన రహదారిపై ముందుగా వెళ్తున్న కారును తన ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

కేబుల్ నిర్వాహకుడు హనుమ ఆకస్మిక మృతి

మధిర రూరల్, జనవరి 19: మధిర సిమ్మర్స్ అసోసియేషన్ ఆడిట్ సభ్యులు, కేబుల్ నిర్వాహకుడు కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్యా హనుమ(42) ఆకస్మికంగా అనారోగ్యంతో మృతిచెందారు. మూడు రోజుల క్రితం హనుమ కేబుల్ లైన్ రిపేర్ కోసం స్తంభం ఎక్కుతూ ప్రమాదవశాత్తూ కింద పడడంతో గాయాలపాలయ్యాడు. శనివారం అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. హనుమ మృతి పట్ల స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వాల్పోస్టర్ ఆవిష్కరణ


సభ వాల్పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైరాటౌన్, జనవరి 19: ఈ నెల 21న 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ ఎంఎల్ మాస్లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి నిర్వహించడం జరుగుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై.పుల్లయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జున్రావు తెలిపారు. ఆదివారం వైరా, తాటిపూడి, గొల్లపూడి, కొండకొడిమలలో శత జయంతికి సంబంధించిన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో మాస్లైన్ కార్యకర్తలు యలదండి బాబు, ఏసోబు, లాలమ్మ, బెజవాడ రాము, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

కారేపల్లి, జనవరి 19: కారేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి రావాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందానాయక్ను ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఆదివారం వైరా ఎమ్మెల్యే రాందాస్నాయక్ ఇంటికి వెళ్లి ఆయనకు ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని అందజేశారు. తుమ్మోజు రాంమూర్తి, వేములూరి కోటాచారి, పోలోజ రామారావు, కల్లూరి నాగాచారి, గుండోజు బ్రహ్మాచారి, సంగు నాగేశ్వరరావు, మోజేపల్లి వాసుదేవచారి పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ

బాధిత కుటుంబానికి పరామర్శ

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సండ్ర

సత్తుపల్లి, జనవరి19: మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుంబూరు ప్రతాప్రెడ్డి సతీమణి భారతి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి భారతి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, తుంబూరి దామోదర్రెడ్డి, పాలెం వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వైద్యులను సన్మానిస్తున్న అపార్ట్మెంట్ వాసులు

రఘునాథపాలెం, జనవరి 19: ఖమ్మం నగరానికి చెందిన సీవీకే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నగర శివారులోని గణేశ్ టౌన్షిప్లో, సాయి విహార్ అపార్ట్మెంట్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటైంది. డాక్టర్ సి.విజయ్ కుమార్, డాక్టర్ స్నేహ గీత వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు ఇచ్చారు. వారిని టౌన్షిప్, అపార్ట్మెంట్ వాసులు సన్మానించారు. అపార్ట్మెంట్ కమిటీ చైర్మన్ సామినేని గంగాధర్, నాయకులు నాగటి ఉపేందర్, జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు నివాళి

నివాళి అర్పిస్తున్న తాతా మధు, బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం రూరల్, జనవరి 19: మండలంలోని బారుగూడెం గ్రామానికి చెందిన వడ్డె శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆదివారం గ్రామంలోని శ్రీనివాసరావు స్వగృహంలో జరిగిన దశదిన కర్మకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసుధన్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. తొలుత శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు బండి సతీష్, తాతా రవిందర్, ఇతర నాయకులు తదితరులున్నారు.

పద్యపఠన విజేతలకు బహుమతులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్, జనవరి 19: తన పద్యాలతో తెలుగు భాష వ్యాప్తికి, సమాజ పురోగతికి తోడ్పడిన ప్రజాకవి, సంఘ సంస్కర్త వేమన జయంతిని ఆదివారం సత్తుపల్లిలో నిర్వహించారు. వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో పుష్ప మాలాలంకరణ చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శతక పద్యపఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మధుసూదన్రాజు, రామకృష్ణ, పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, శైలజ, మణి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ ఇంజినీర్గా బనిగండ్లపాడు వాసి

ఎర్రుపాలెం, జనవరి 19: మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన నల్లమోలు శ్రీనివాసరెడ్డి కుమారుడు ఉపేందర్రెడ్డి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సింగరేణి కంపెనీలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్గా ఉద్యోగం సాధించాడు. సామాన్య రైతు కుటుంబం నుంచి ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన ఉపేందర్రెడ్డికి పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

వైద్యశిబిరం విజయవంతం


వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

వైరాటౌన్, జనవరి 19: బోడేపూడి కళా నిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్యశిబిరాన్ని ఆదివారం 115వ నెల విజయవంతంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. ఖమ్మం శరత్ మాక్స్విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య బృందం విక్రమ్సింగ్, శ్రీకాంత్, ప్రశాంత్, పాషా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ.. ప్రతిరోజు వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్రావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కొంగర సుధాకర్, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రేపాకుల వెంకన్నకు నివాళి


వెంకన్న మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం, జనవరి 19: సీపీఎం మండల నాయకుడు రేపాకుల వెంకన్న(48) రోడ్డు ప్రమాదంలో అకస్మికంగా మృతిచెందాడు. ఆదివారం తన స్వగ్రామైన పిండిప్రోలు పంచాయతీ శివారు పాపాయిగూడెంలో పలు పార్టీల నాయకులు వెంకన్న భౌతికఖాయంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. వివిధ పార్టీల నాయకులు నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, కొమ్ము శ్రీను, చామకూరి రాజు, పరికపల్లి చంద్రశేఖర్, కమ్మకోమటి నాగేశ్వరావు, మండడి ఇజ్రాయిల్ నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.